# ప్రార్థన
# 1

## దేవుడు

నేను ప్రార్థనయందు నమ్మికయుంచను ... దేవునియందు నమ్మికయుంచుతాను గనుక, నేను ప్రార్థిస్తాను. ఈ సరళమైన సత్యం మనం ప్రార్థనను ఎలా దుర్వినియోగం చేస్తామో తెలుపుతోంది. (1) దేవుని అర్థం చేసికొనడంలో మనం తప్పిపోతాం, (2) విశ్వాసాన్ని అర్థం చేసికొనడంలో కూడా తప్పిపోతాం. ప్రార్థన అనేది మనం దేవుని మీద ఆధారపడడం మరియు మన విశ్వాసాన్ని వ్యక్తపరచడమునైయుంది. దేవుని గూర్చిన మన జ్ఞానం ఆయనతో మాట్లాడే అలవాటును తీర్మానిస్తుంది. ఊరక యిక్కడ ఉంచిన విషయం దేవుడు! ఏలిక, అత్యున్నతుడు, పరిశుద్ధుడు, అనంతుడు, నిత్యుడు, సర్వశక్తుడు, సర్వజ్ఞుడు, నీతిపరుడు, కనికరముగల దేవుడు. సృష్టించే, రక్షించే, తీర్పు తీర్చే దేవుడు! అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు! దేవుడైన యెహోవా! దేవునితో ఉన్న బాంధవ్య జ్ఞానంతో ప్రార్థన యొక్క ఏ పరిశీలనయైనా ఆరంభమౌతుంది. మనం దేవుని వెదకాలి, దేవుని ఎరగాలి, దేవునియందు నమ్మికయుంచాలి, దేవునికి లోబడాలి. ఇది లేకుండ ప్రార్థనయే లేదు. ప్రార్థన యొక్క గాఢత్వం దేవునియందలి భయభక్తిమీద ఉంటుంది.

గనుక, దేవునిపై దృష్టి నిలుపు. మనం దేవుని చూస్తాం అప్పుడు ఆరాధిస్తాం. వారు దేవుని ఎదుటికి వచ్చినప్పుడు, సీనాయి వద్ద మోషే వణకాడు, దానియేలు నీరసిల్లాడు, అపొస్తలుడైన యోహాను చచ్చినవానివలెనయ్యాడు. సజీవుడగు దేవుని సర్వాధిపత్యపు ఏలుబడిని ఎదుర్కొన్నారు! ప్రార్థన దేవునిచే నిర్వచింపబడింది, దేవునియందలి మన విశ్వాసంచే నిర్వచింపబడింది. మన ప్రార్థనలు దేవునికి మన ప్రత్యుత్తరాలు. ఇది ప్రార్థన యొక్క ఆరంభం. నేను నిమిత్త మాత్రుడను, బలహీనుడను, జ్ఞానహీనుడను, పాపిని, నశించినవాడను, శిక్షార్హుడను. పడిపోయిన నరునికి సర్వాధిపతియైన దేవుడు కావాలి! వానికి ఆయన ఉన్నాడు. నశించిన నరునికి రక్షకుడు కావాలి! అతనికి ఆయన ఉన్నాడు! అత్యున్నతుడు (ఇంద్రియాతీత / అభివ్యక్తి) దేవుడు సంపూర్ణ సత్యానికి పునాదియై ఉన్నాడు. అధికార పూర్వకమైన దేవుడు లేకుండ, నీతిశాస్త్రంగాని, నైతిక విలువలుగాని ఉండనేరవు. శాశ్వతుడగు దేవుడు నిత్య సత్యాలను బయలుపరచుతాడు. పడిపోయిన నరుడు దేవుని స్పర్శించడం కాదు–దేవుని ఎరగాలి. నేటి ప్రజలలో, ఆలోచనలు "బయటికి వెళ్లాయి." ఫీలింగ్స్ "లోనికి" వచ్చాయి. దేవుని "స్మరించినట్టు" లేఖనాల్లో ఎక్కడా కన్పించదు.

"వెలుపలనుండెడు" అధికారంగల దేవుని జనులు నిరాకరిస్తారు. అంతర్వర్తిత దేవుని,

ఆత్మాశ్రయ భావాలమీద వారు దృష్టి నిలుపుతారు. లోబడియున్న మనోభావన అంటే, లేఖనాల్లోని సర్వాధిపతియైన దేవుడు, తమకు "అనుకూలమైన దైవంగా" తగ్గించబడ్డాడు. దేవునివలె ఉండడానికి మనకు మనం మారడానికి బదులు, దేవుని మనలా తగ్గించుకుంటాం. "దేవా, నీ దాసుడు ఆలకించుచున్నాడు, సెలవిమ్ము" అనడానికి బదులు "దేవా, నీ దాసుడు మాట్లాడుతున్నాడు, ఆలకించు" అన్నట్టుంది. నీవు దేన్ని కోరుకుంటావు? "దేవుడు నాతోటి నావికుడు" అని నీవంటే, అప్పుడు నీవు సీట్లు మార్చుకోవలసి యుంటుంది! విషాదకరంగా, దేవుని ప్రసన్నతను తాము ఫీలవుతున్నట్టు చెప్పుకునేవారు, ఆయన స్వరాన్ని వినడానికి నిరాకరిస్తారు. పతనమైన నరునికి బైబిలంతటిలో ఒక చిన్న సలహా తునక ఉంది: అది "ఆలకించు!" అనేదే. నరుడు దేవుని సన్నిధిని ఆలకించడానికి, విశ్వసించడానికి, లోబడడానికి, అనుసరించడానికి తన్ను తాను తగ్గించుకోవాలి.

ప్రార్థన విషయంలో జాగ్రత్తగా ఉండు! ప్రార్థనను భయభక్తులతో చేయి! దేవుని సముఖానికి పరిగెత్తకు. ప్రార్థనకు భయభక్తి అవసరం ఎందుకంటే మన దేవుడు "దహించు అగ్నియైయున్నాడు." "దేవునికి భయపడు!" నీ మోకాళ్లను వంచు … సాగిలపడు, వణకు … నిశ్శబ్దంతో కదలకుండా ఉండిపో … కృతజ్ఞతతో పూర్తిగా నింపబడు … నిన్ను నీవు లోబరచుకో … విడిచిపెట్టు … సమర్పించుకో … ఆనందించు … దేవుని స్తుతించు! దేవుని తగ్గించినప్పుడు స్వార్థపరమైన ప్రార్థన వస్తుంది. దేవుడు … మారని దేవుడు! ఇక్కడే ప్రార్థన ఆరంభమై, కొనసాగి, అంతమౌతుంది. "నీ చిత్తము సిద్ధించునుగాక" అని ప్రభువైన యేసు ప్రార్థించాడు. "నీ చిత్తము మార్చబడునుగాక" అని మనం ప్రార్థించకూడదు.

గనుక ప్రార్థన ఒక టెక్నిక్ కాదు; అది ఒక బాంధవ్యం. తన సృష్టికర్త ఎదుట నరుడు తన్ను తాను తగ్గించుకుంటాడు. ప్రార్థనలో నరుడు తన బాధ్యతకు హాజరౌతాడు. "నా యిష్టము కాదు; నీ చిత్తమే సిద్ధించునుగాక"; "దేవా; నీవు నాకు కావాలి, దేవా, నిన్ను నేను కోరుకుంటున్నా!" ఆత్మ సంబంధమైన స్థితిలోని ముఖ్యాంశం – ఆధారపడడం. దేవుని ఎరగడమనేది – ఇతరులను గూర్చి ఆలోచించడం, జీవించడం, భావించడం అనేవాటిని మార్పు చేస్తుంది. దేవుడు కావలసిన ప్రజలు ప్రార్థిస్తారు! తాము ఆరాధించే దేవునిలా జనులు మారతారు. ప్రార్థనను గూర్చి చదవడం దేవుని గూర్చి లోతుగా చదవడమే.

# “మాకును ప్రార్థన చేయ నేర్పుము”

## (లూకా 11:1–13)

> “ఆయన ఒకచోట ప్రార్థన చేయుచుండెను. ప్రార్థన చాలించిన తరువాత ఆయన శిష్యులలో ఒకడు–ప్రభువా, యోహాను తన శిష్యులకు నేర్పినట్టుగా మాకును ప్రార్థన చేయ నేర్పుమని ఆయన నడిగెను” (లూకా 11:1).

“మాకు ప్రార్థన నేర్పుము.” ... “నాకు ప్రార్థన నేర్పుము.” బాగా పరిచయమున్న లేఖన భాగాలను ఎక్కువ జాగ్రత్తగా చదవాలి; అంతగా పరిచయం లేని భాగాలు చదివి తీరాలి. ప్రభువైన యేసు అధికారం గలవానిగా బోధించినట్టు ఆయన శిష్యులు విన్నారు; ఆయన చేసిన గొప్ప అద్భుతాలను వారు కన్నారు; ఆయన శక్తిని బట్టి వారు భయపడ్డారు ... అయినా, వారందరు ఏకంగా, “మాకును ప్రార్థన చేయ నేర్పుమని” ఆయనను వేడుకున్నారు. ప్రార్థన అనేది సహజ ప్రేరణ ఎందుకంటె, మతమనేది ప్రార్థనా హృదయంలో ఉంది. మనం యింటిపై గుబులుగలవారం. ఇంటిపై గుబులును కేవలం ప్రార్థన మాత్రమే బాగుచేస్తుంది. పెద్ద అనుభవానికి ప్రార్థన అనేది చిన్న పదం. మన లేఖన భాగం, లూకా 11:1–13 లోకమంతటిలో మహా గొప్పదైన ఒకే వ్యాసం. ప్రార్థనను గూర్చి తన శిష్యుల ప్రార్థనను ప్రభువు విన్నాడు! ప్రార్థనను గూర్చిన ముఖ్యమైన సూత్రం ఈ భాగంలో నేర్పించబడింది.

“మహా గొప్ప పరిశోధన ఏది?” అని ఒక విజ్ఞాన శాస్త్రవేత్తను అడిగినప్పుడు, “ప్రార్థనను గూర్చి కనుక్కో” అని అతడు జవాబిచ్చాడు. సంఘ సభ్యులు ప్రసంగం వినడానికి ఆరాధనకు వస్తారని సువార్తికులనుకుంటారు. ప్రాథమికంగా వారు అందుకు రారు! ఎలా ప్రార్థించాలో నేర్చుకొనడానికి వారు వస్తారు. ప్రార్థించడమంటే ఆత్మ సంబంధంగా గాలి పీల్చుకొనడమే. ప్రార్థన బహు సహజమే అయ్యుండవచ్చు, అయితే అది కష్టతరంగా ఉంటుంది. “నేను ప్రార్థనను, దేవా, నన్ను చదువుము.” అడిగినట్లయితే, “మతంలో అనేకులు ఏమి చేయాలని నీవు యిష్టపడతావు?” అని నిన్ను నీవు దానికి సార్వత్రికమైన జవాబు కేవలం, “ప్రార్థించు” అనేదే. “మతంలో మన యొక్క మహా గొప్ప పతనం ఏమి?” అని అడిగితే, చిన్న జవాబు ఏమిటంటే – “ప్రార్థన.”

బాప్తిస్మమిచ్చు యోహానును సహజంగా “నరకాగ్ని – గంధకము”ల తీవ్రమైన ప్రసంగీకుడని అనుకుంటాం. తన శిష్యులకు అతడు ప్రార్థనాపరుడుగాను, ప్రార్థనను నేర్పించువాడుగాను తెలుసు. నవ మానవుడు స్వేచ్ఛాయుత ధర్మంలో మునిగియున్నాడు. ఐగుప్తు దాస్యంలో ఉన్న హెబ్రీయులు కూడా అలాగే తలంచారు. “మమ్మును విడిపించండి దేవా” అని వారు ప్రార్థించారు. దేవుడు వారిని విడిపించాడు. వారు ప్రయాణంలో ఉన్నారు. వారు స్వతంత్రులుగానే ఉన్నారు, అయినా దప్పికగొని యున్నారు! స్వాతంత్ర్యంలో ఉన్న మానవుడొక్కడే ఘోర స్వరూపముగలవాడు. నరుడు దప్పిగొనియున్నాడు! చాల

శతాబ్దాలకు పూర్వం ఆగస్టీన్ యిలా అన్నాడు: "మీయందు అవి విశ్రమించేవరకు మా ఆత్మలకు విశ్రాంతి లేదు."[1] నరుడు దేవుని కొరకు–తృష్ణగొని యున్నాడు. అపొస్తలులు అద్భుతాలు చేయగలిగియుండిరి. ఇది ఉల్లసింపదగినదే. అయితే లోపల అంతర్భాగంలో వారు కేవలం ప్రార్థించగోరారు. మతంలో ప్రార్థనా స్థానాన్ని తీసికోగలిగేది ఏదీ ఉండదు. మతం పోరాటం, అక్షరార్థంగా, ప్రార్థనపై పోరాటమే. "ప్రార్థించ నాకు నేర్పుము; నీవు నాయందు ప్రార్థించుము."

## ప్రార్థన విశ్వాసమైయుంది

ప్రార్థన కీలకమయ్యింది, ఎందుకంటె దేవునితో మనకుగల బాంధవ్యాన్నీ, మన నిజమైన విశ్వాసాన్నీ, ఉన్నపాటున మన జీవితాలనే ప్రార్థన ప్రదర్శిస్తుంది. అందువలననే, ప్రార్థనను గూర్చి ఆలోచించడం గాఢంగా భయపెడుతుంది! ప్రార్థనను మంత్రంగా మాత్రం తలస్తే, దేవునితో మనకున్న బాంధవ్యం విగ్రహారాధనగా ప్రకటమౌతుంది. "దాని పేరు చెప్పు, దాని కోరుకో; అడుగు, దాన్ని చేజిక్కించుకో" అని టెలివిజన్ ప్రసంగీకులు ప్రకటిస్తారు. అది మన దురాశను, దేవుని మనం దోచుకొనడాన్ని సూచిస్తుంది. ప్రార్థన భయాన్ని కలిగిస్తుంది! మనం కొద్దిగా ప్రార్థించినా, అసలు చేయకపోయినా, దేవుని యందు విశ్వాసం ఉంచం. ప్రార్థనలో నిరుత్సాహపడినప్పుడు, దేవుడు మనకు సమాధానం చెప్పుతున్నట్టు, మనకు మనమే దేవుళ్లమౌతాం. యథార్థంగా, నిరాశను మనం ఆరాధించలేము కదా. దేవుడు దేవుడు గనుక, మనం ఆయనను నమ్ముకోవచ్చు. స్వార్థపరంగా తమకేమి కావాలో వాటిని పొందడానికి గాను, "మాకు ప్రార్థించ నేర్పుమని" శిష్యులు అడుగలేదు. యేసు "దేవునితో సరిగా ఉన్నట్టు" వారికి తెలుసు. పరలోకపు తండ్రితో తనకు సన్నిహితమైన సంబంధమున్నట్టు వారు యేసును ఎరుగుదురు. ఆయనకు ఏమి ఉందో దానియందు వారు తృష్ణగలిగియున్నారు! వారు ఒక కార్య సూక్ష్మతనో, సూత్రాన్నో చూడలేదు; ఆయన మాటలు నాటేలా మాటలాడి నందుకు వారు మోజుపడలేదు. వారు దాన్ని చూచినప్పుడు నిజమైన ప్రార్థనను వారు గుర్తించారు! అది "మరకలుపడ్డ గ్లాసు యొక్క రూపంలోనో" లేక "పరిశుద్ధమైన మూలుగు' ' లోనో వారు దాన్ని చూడలేదు. సర్వశక్తిగల దేవుని సన్నిధానానికి అణకువగల మనిషిని అనుమతించబడడం ప్రార్థన! ప్రార్థన అనేది దేవునితో మాట్లాడడం కంటె ఎక్కువైనది. ప్రార్థన దేవుని (మాటను) ఆలకించడం కంటె మిన్నయైనది. ప్రార్థన అంటే దేవునితో ఉండడం!

శిష్యులు "ప్రార్థించ నేర్పుము" అన్నారు గాని "ఎలా ప్రార్థించాలో నేర్పుము" అని అనలేదు. ఇందులో కీలకమైన వ్యత్యాసముంది. ప్రార్థనను గూర్చి మనం మాట్లాడతాం; ప్రార్థనమీద లక్షలకొలది పుస్తకాలు, టేపులు ఉన్నాయి; ప్రార్థన మీద మనం వ్యాసం వ్రాయవచ్చు. ఇవన్నీ మనలను నిరాశపరచాయి. ఎందుకు? అవి కేవలం సూత్రాలకు, యుక్తికి తిరిగి మారుతుంది. ప్రార్థన అనేది ప్రార్థించడంవలననే నీవు నేర్చుకుంటావు! ప్రార్థించాలనే భావన కలిగినప్పుడే ప్రార్థించే వ్యక్తి ఎక్కువగా ప్రార్థించడు. "ప్రార్థించిన తరువాత ప్రార్థించిన దానికంటె నీవు ఎక్కువగా చేయవచ్చు అనేది నిజమే, కాని నీవు

ప్రార్థించేవరకు ప్రార్థనకంటె నీవు ఎక్కువ చేయలేవు." మొదట ప్రార్థించు! జీవించడానికి మనం ప్రార్థిస్తాం! ప్రార్థన జీవితమైయుంది! మతం యొక్క కేంద్రం ప్రార్థనయైయుంది. "ప్రభువా, నమ్ముచున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము" అనేది ప్రార్థన యొక్క సంగ్రహమైయుంది (మార్కు 9:24). "... దేవా, పాపినైన నన్ను కరుణించుము"! అనేది ప్రార్థన (లూకా 18:13). ప్రార్థన అనేది ఒప్పుకోలు. ప్రార్థన లోబడుటయైయుంది. ప్రార్థన నిస్సహాయత. ప్రార్థన దేవునివైపు తేరి చూడడం. ప్రార్థన విధేయత. ప్రార్థన దేవునితో కూడిన జీవితం.

ఏ లోపమైనా ప్రార్థనా లోపమే. ఏ పాపమైనా ప్రార్థనా లోపమే. ప్రార్థించే దానికంటె ప్రార్థనను గూర్చి వ్రాయడం సులభం; ప్రార్థనను గూర్చి అనేక వాస్తవాలు ఎరిగియుండియు ప్రార్థించకపోవచ్చు. ప్రార్థనకు మనలను మనం అప్పగించుకోవాలి. ఈ భావంలో ప్రార్థనా చట్టము విశ్వాస చట్టానికి ముందు వస్తుంది.

## ప్రార్థన శక్తి

ప్రభువు ప్రార్థిస్తుండగా వినే భాగ్యం ఆయన అపొస్తలులకు దక్కింది! ఎంతటి మహా గొప్ప భాగ్యమది! మూడు సంవత్సరాలు మించిన కాలంలో అనేక పరిస్థితులలో వారు ప్రభువైన యేసును గాంచారు. ఆయన బోధించగా విన్నారు, రోగులను స్వస్థపరచగా తిలకించారు, చిన్న పిల్లలను దీవించగా వీక్షించారు. వారు చూచినదేదియు ఆయన ప్రార్థనా జీవితానికి సాటికాదు! యేసు యొక్క మహిమ ప్రార్థనయైయుంది! ప్రార్థన "అమరికకంటె" అధికమైనది; అది "శక్తియైయున్నది."

"ఓ చిన్న ప్రార్థన చెప్పడాన్ని" ప్రభువు తన శిష్యులకు నేర్పించలేదు. ప్రార్థన చెప్పడం, ప్రార్థించడం అనేవి రెండు వ్యత్యాసమైన సంగతులు. యేసు ప్రార్థించెను. ఆయన తన శిష్యులకు ప్రార్థించ నేర్పించాడు. ప్రభువు వారితో కూడ ఉన్నను, ప్రార్థన యొక్క అత్యవసరతను వారు చూచారు. ప్రభువైన యేసుకే ప్రార్థన అవసరమైయుంటే, మనకు కూడా ప్రధానమైయుండాలి.

గనుక, సంఘము యొక్క పనియే ప్రార్థనయైయుంది. సంఘములోని ప్రార్థనను "ఆహ్వాన శ్లోకంగానో స్వస్తి వాచకంగానో" మాత్రమే కుదించకూడదు. మన బహిరంగ ప్రార్థన దేవునికేగాని నరునికి కాదు. అనేకమైన ప్రార్థనలు "బూటకమైనవి." అలవాటుగా చేసే దానిని విసర్జించాలి. నీవు ప్రార్థించేది "మనుష్యుల చెవులకా," "దేవుని హృదయానికా?" నీ సొంత ప్రార్థనను నీవు శ్రద్ధగా ఆలకించావా? ఎదురు చూచేదాన్ని ప్రార్థించావా? లేక అవసరమైనదాన్ని ప్రార్థించావా? మనం నిజంగానే ప్రార్థించామా? ఆది సంఘం ప్రార్థించినప్పుడు యిల్లు కంపించింది (అపొ. 4:31). ఆయనకు ఏముందో వారు దానిని పొందారు! సహోదరులు ఏకంగా కూడి నేడు ప్రార్థించితే, ఏమి జరుగుతుంది? బైబిల్లో అధికంగా ఆజ్ఞాపింపబడిన ఆజ్ఞ ప్రార్థనే; అయినా బహు తక్కువగా లోబడేది కూడా ప్రార్థనకే. ప్రార్థించడంలో తప్పిపోతే సంఘం పతనమౌతుంది. ప్రార్థన మన నిజ స్వరూపాలను బయటపెట్టుతుంది. గనుక మనము కూడా ఆదామువలె "చెట్లు చాటున దాగవలసి వస్తుంది." మన పనికి మన గర్వాన్ని వ్యక్తపరచకుండ ప్రార్థన ఆపుతుంది. క్రైస్తవుడు చేయగల బహు ప్రాక్టికల్ పని ప్రార్థన. నీవు చాలసేపు ప్రసంగించవచ్చు. కాని నీవు ఎప్పుడును ఎక్కువగా ప్రార్థించలేవు.

ప్రార్థనను తప్పించి మనం ఏమీ చేయకూడదు!

## ప్రార్థన ఒక నమూనా

"ప్రార్థించుట మాకు నేర్పుమని" శిష్యులు అడిగినా, అందులో "ఎలాగు" అనేది యిమిడియుంది. ప్రజలు నేడు సత్యము, సిద్ధాంతము, నమూనాలో ఆసక్తిలేనివారై యున్నారు. ప్రభువైన యేసు ఒక మోడల్, ఒక సంక్షేప వర్ణన, ఒక రూపంతో ఆరంభించాడు. జీవితంలో ఏదైనా ప్రాథమికమైన వాటితోనే ఆరంభం కావాలి. కాలి బంతి యొక్క "ఆటల యుక్తిలో" మనం ఫెయిల్ అవుతాం. సంగీతపు ఆశుకవిత్వం చెప్పక ముందు ఒకడు తీగలపై ప్రవీణుడైయుండాలి. యువకులు రూల్స్ నేర్చుకోవాలి; వృద్ధులు మాత్రమే తమ జ్ఞానంతో మినహాయింపులను ఎరుగగలరు. ప్రార్థన "నమూనాలో శక్తియైయుంది."

ప్రభువైన యేసు మన శ్రద్ధను బంధించాడు. ప్రార్థనలోని శాస్త్రమంతా కొద్ది మాటలలోనే ఆయన యిమిడ్చాడు. తన "ఆదర్శ ప్రార్థనకు" తరువాత పాఠం సమర్పించబడింది. అది "ప్రభువు ప్రార్థన" అని పిలువబడింది ఎందుకంటే ఆయన దానికి కర్త. అది బైబిలు ప్రకారమయ్యింది ఎందుకంటే అది బైబిల్లో దాఖలు చేయబడింది. ఇది కంఠత చేయబడింది. అది చెప్పవచ్చు, ప్రార్థించవచ్చు, అది పాడవచ్చు. అది చదువవచ్చు. మనమందరం ప్రారంభించేది యిక్కడే.

## ప్రార్థన పట్టుదలతో కూడినది

యేసు ప్రార్థనతో మనకున్న "అవివేకాన్ని" పేల్చివేశాడు. ఆయన మనకు దిగ్భ్రమ కలిగిస్తాడు! శిష్యుల విన్నపానికి బదులిస్తూ, యేసు కేవలం ఒక సరళమైన రూపాన్ని యిచ్చాడు. ఇది నిరాశకలిగించవచ్చు! అనుమతి పొందడానికి యిచ్చెడి రహస్య పదమేమీ లేదు మర్మమైన పసితనాన్ని  ఆయన యిక్కడ ఉపయోగించలేదు. ఈ రూపంతో ఆరంభించి, దానియందు నిలకడగా ఉండు! నీవు దానిలో తీవ్రంగా నిమగ్నం కాకుంటే, దేవుడు ఎందుకు అందులో నిమగ్నమైయుండాలి? ప్రార్థనలో నీవు పోరాడడానికి యిష్ట పడకున్నట్టయితే, దేవుడు ఎందుకు ఆలకించాలి? ప్రార్థించడమంటే ఆలోచించడం. ప్రార్థించడమంటే లోబడడం. ప్రార్థించడమంటే అడగడం, వెదకడం, తట్టడమైయుంది. అడుగుతూ, వెదకుతూ, తట్టుతూ ఉండు. దేవుడు సీసాలో ఉండే భూతం కాదు. ప్రార్థన పనియై ఉంది. ప్రార్థన కష్టమయింది. ప్రార్థన సమయం తీసికొంటుంది. ప్రార్థనకు మన జీవితాలు కావాలి, కేవలం మన పెదవులే కాదు. కొద్దిమంది ప్రార్థిస్తారు. ఇంకా తక్కువ మంది నిలకడగా ఉంటారు. ఒకడు తన "వేలితో దేవునివైపు చిటిక" వేయలేడు. ప్రార్థన అధికారంతో అడిగేది కాదు.

యేసు దేవుని ఎరిగినవాడు మాత్రమే కాదు, ఆయన మనలను కూడా ఎరిగినవాడై యున్నాడు. లూకా 11:5-8లో ఇద్దరు స్నేహితులను గూర్చిన ఉపమానంతో పట్టుదల కలిగియుండడాన్ని గూర్చి ఆయన ఉదహరించాడు. అవసరతల్లో మనం స్నేహితులను సందర్శిస్తాం. అయినా, అతి శ్రేష్ఠమైన స్నేహితులతో సహా మన సమయాలను స్థలాలను

జ్ఞానంగా కోరుకుంటాం. అర్థరాత్రి సహజంగా సరియైన సమయమైయుండదు! నిద్రనుండి ఒకరిని మేల్కొల్పడం మొరటుగా అన్పించవచ్చు. రేపు ఎటుదిరిగి వ్యాపారపు వేళలు ఉంటాయి. సణుగుకొంటూనైనా–నీ పట్టు విడువని స్థితికి తట్టుకోలేక నీ విన్నపాన్ని మధ్యరాత్రి తరువాత ఒక స్నేహితుడు తృప్తిపరచవచ్చు. దేవుని ఇష్టము–లేమిని లూకా 11:5–8లోని ఉపమానం బోధించడం లేదు; అది దేవుని యిష్టాన్ని సూచిస్తుంది. దేవుడు దేవుడు గనుక ప్రార్థన శక్తియైయుంది. నేను ప్రార్థనయందు నమ్మికయుంచను, దేవునియందు నమ్మిక ఉంచుతా. దేవుడు లభ్యమౌతాడు. ప్రార్థనకు ప్రార్థించడం కంటె అంతిమ వాదం ఏమీ ఉండదు. ప్రార్థన సంపూర్ణంగా నూతన పరిస్థితిని కలిగిస్తుంది. ప్రార్థన అనంతరం ప్రతిదీ వ్యత్యాసంగా ఉంటుంది. రూపాన్ని నేర్చుకో, అప్పుడు నిలకడగా ఉండు.

## ప్రార్థన అంటే పొందడం

"... అడుగుడి, మీ కియ్యబడును; వెదకుడి, మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును" (లూకా 11:9). బైబిల్లో 667 నిశ్చితమైన విన్నపాలు, 654 ప్రత్యేకమైన జవాబులు ఉన్నట్టు ఎవరో ఒకరు గుర్తించారు. ఇది బహు ఎక్కువ శాతం! పదమూడు ప్రార్థనలు జవాబులు పొందకుండా పోయాయని యిది చెప్పడం లేదు! ప్రార్థనకు సంబంధించి లూకా 11లో ముఖ్యమయ్యింది ప్రార్థించు ... ప్రార్థించు ... ప్రార్థించు అనేదే! ఏమి వాగ్దానములు! దేవుడు వాగ్దానాలు చేసి, వాగ్దానాలు నెరవేర్చు దేవుడైయున్నాడు. "నీ విశ్వాస్యత గొప్పది!" అడుగు, వెదకు ... తట్టు! ప్రార్థనయందు పట్టుదల కలిగి యుండడం అనుగ్రహాన్ని పొందుతుంది. దావీదు కీర్తనలు చదువు. మనలను ఎరగడంలో, యేసు తండ్రులను ఎరిగినవాడైయున్నాడు. నేను తండ్రిని; నేను తాతను. తండ్రులు ప్రేమతో అవసరతలు తీర్చుతారు. యేసు రూపంనుండి–స్నేహితుల యొద్దకు అక్కడనుండి తండ్రుల యొద్దకు వెళ్లాడు! భూలోక సంబంధమైన తండ్రులే అవసరతలు తీర్చువారైతే పరలోకమందున్న తండ్రి యింకా ఎంతగా తీర్చుతాడో! ప్రార్థన అనేది తొలి మాట. ప్రార్థన అనే దగ్గర మనం ప్రారంభిస్తాం. ప్రార్థన అనేది చివరి పదం కూడా అయ్యుంటుంది.

ఈ ప్రశ్నలను ఆలోచించు: (1) ప్రభువైన యేసు రేపే తిరిగి వస్తాడని మనం ఎరిగి యున్నట్టయితే, నేటి దినంలో ఎంత భాగం ప్రార్థనకు యివ్వబడుతుంది? (2) "నేను ఎక్కువగా ప్రార్థించి ఉండవలసిందేయని" పరలోకమందు మనలో ఎక్కువమంది ఒప్పుకొనరా?

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి."

సూచన

[1]Augustine, a theologian and writer, was one of the Latin Fathers (A.D. 354-430).